క్లుప్తంగా

ఎమ్మెల్యేకు స్వర్ణోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న భజన మండలి సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : శ్రీ పాండురంగస్వామి భజన మండలి స్వర్ణోత్సవాలకు రావాలని కోరుతూ భజన మండలి సభ్యులు, పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, భజన మండలి అధ్యక్షుడు చక్రాల నర్సింహ, ప్రధానకార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, గుండు వెంకటేశం, భారత వెంకటేశం, పండరీనాథ్, దోర్నాల శ్రీనివాస్, దేవరకొండ అశోక్, రుద్ర భాస్కర్, రవీందర్, లక్ష్మయ్య, సీత పాండు, నగేశ్ పాల్గొన్నారు.

దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయం



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ , మాజీ సర్పంచ్

చౌటుప్పల్ రూరల్: విద్యారంగ అభివృద్ధికి దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేష్, మాజీ సర్పంచ్ బక్క స్వప్న అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో దివీస్ పరిశ్రమ యాజమాన్యం రూ.9 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి దీప,కార్యదర్శి సురేష్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీ గుళ్ల పెంటయ్య,నర్సింహ్మారెడ్డి,అంగన్‌వాడి టీచర్ కె.మాధవి, మంజుల, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

బొమ్మలరామారం : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి అన్నారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, కళ, శ్రీకాంత్, శంకర్, నరేష్, మల్లేష్, శ్రీనివాస్, రాములు, బాల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లి, పల్లెపహాడ్ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ రమేష్, ఎస్‌ఆర్‌పీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దని వినతి

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయకుండా చర్య తీసుకోవాలని కోరుతూ పలువురు గ్రామస్తులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల రేడియేషన్ ప్రభావంతో గ్రామానికి చెందిన ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు.

కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం తగదు

రాజాపేట : కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం తగదని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో నాయకులు ధర్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్ద కందుకూరు, తాళ్లగూడెం గ్రామాల్లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. గర్భం దాల్చని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రైతులకు మేలు జాతి పాడి పశువులు, కృత్రిమ గర్భదారణ పై అవగాహన కల్పించారు. పాడి రైతులకు పాల దిగుబడిని పెంచే ఖనిజ మిశ్రమ లవణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఏఎస్ శ్రీకాంత్, డా. శివరామక్రిష్ణ, ఆలేరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కృష్ణ చైతన్య, భానుచందర్, భాస్కర్, కరుణాకర్, భరత్, నర్సింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రయాణం.. ప్రమాదకరం

- రాజాపేట మండలంలో అస్తవ్యస్తంగా గ్రామీణ రోడ్లు
- అడుగడుగునా గుంతలు, కంకరమయం
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



పగుళ్లు పట్టిన దూది వెంకటాపురం- రఘునాథపురం రోడ్డు



నెమిల క్రాసింగ్ నుంచి దూదివెంకటాపురం వెళ్లే దారి ఇలా..

రాజాపేట : ఓ వైపు గుంతలు, మరోవైపు కంకర తేలిన రోడ్లు.. రాజాపేట మండల వ్యాప్తంగా ఏ దారిలో వెళ్లినా రహదారుల పరిస్థితి ఇంతే. బీటీ రోడ్లన్నీ ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత అధ్వానంగా తయారయ్యాయి. ప్రధాన రోడ్లే కాదు.. అంతర్గత రహదారులు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. వాహనదారులు భయపడుతూ వాహనాలను నడపాల్సిన దుస్థితి నెలకొంది. రాత్రివేళ ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

ఇదీ పరిస్థితి..

రాజాపేట నుండి సింగారం, బొందుగుల, నెమిల క్రాసింగ్ నుంచి దూదివెంకటాపురం, రఘునాథపురం -దూదివెంకటాపురం, రాజాపేట నుంచి గురుకుల పాఠశాల మీదుగా నమిల గ్రామానికి వెళ్లే రోడ్డు, పొట్టిమర్రి నుండి రఘునాథపురం వరకు, బేగంపేట నుంచి ఏనె మీదుగా చల్లూరు వెళ్లే బీటీ రోడ్డు, నెమిల నుండి నెమిల క్రాసింగ్ వరకు ఇలా వెళ్లే బీటీ రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. ఈ రోడ్లన్నీ వేసిన నాటి నుండి తిరిగి రెన్యూవల్ చేయకపోవడం, కనీసం రోడ్లపై ఏర్పడ్డ గుంతలాన్నా సరిచేయకపోవడంతో ఏళ్ల తరబడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి బీటీ రోడ్లు సరిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

భయమేస్తుంది



రాజాపేట నుంచి సింగారం వచ్చే బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణించలేక పోతున్నాం. రాత్రివేళ ఏ ప్రమాదం జరుగుతుందోనని భయమేస్తోంది. ఏళ్ల తరబడి రోడ్డును సరిచేయలేకపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

– వంపు రమేష్ సింగారం గ్రామస్తుడు

మట్టిరోడ్డుగా మారింది



పొట్టిమర్రి నుంచి రఘునాథపురం వచ్చే రోడ్డు పూర్తిగా బీటీ పోయి మట్టి రోడ్డుగా మారింది. రోడ్డుపై గుంతలు పూడ్చడానికి మట్టిపోశారు. వర్షం వస్తే మట్టిపోయి యథావిధిగా గుంతలు ఏర్పడి రోడ్డుపై వెళ్లలేకుండా మారుతుంది. అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేయాలి.

– బీమనపల్లి రమేష్, రఘునాథపురం

మోకాళ్లపై నిలబడి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

భువనగిరిటౌన్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు తలపెట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా శుక్రవారం సమగ్ర శిక్షా ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సమ్మెకు రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , రిటైర్డ్ ఎంఈఓ లక్ష్మీనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంగ పాండరి, తిరుపతి, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, కష్ణ, సంజీవ పాల్గొన్నారు.

దాతలు ఇచ్చిన స్థలాన్ని పరిరక్షించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం నాయకులు

మోత్కూరు :మున్సిపల్ కేంద్రంలో కస్తూరిబాగాంధీ పాఠశాల వద్ద ఫాదర్ టి.బాలశౌరి మినీ స్టేడియం ఏర్పాటు కోసం ఇచ్చిన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల సమీపంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఎగమాటి రవికుమార్ వద్ద ఫాదర్ బాలశౌరి డబ్బులు చెల్లించి భూమిని విక్రయించాడని తెలిపారు. 2011లో అట్టి స్థలంలో కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను ప్రభుత్వం నిర్మించిందన్నారు. మిగిలిన స్థలాన్ని ఇటీవల ఎగమాటి రవికుమార్ ఆ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అఖిలపక్షం నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కొణతం నాగార్జున్ రెడ్డి, యానాల దామోదర్‌రెడ్డి, బయ్యని రాజు, బొల్లు యాదగిరి, మల్లేషం, మందుల సురేష్, పల్లె భిక్షం, పైళ్ల యాదిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, దామరోజు సత్యనారాయణచారి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పల్లివేట మహోత్సవం



భువనగిరి : పల్లివేట ఉత్సవంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు



యాదగిరిగుట్ట : పడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సునీత, మహేందర్‌రెడ్డి దంపతులు

భువనగిరి : పట్టణంలోని శబరినగర్‌లో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం పల్లివేట ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో గణపతి హోమం, కలశపూజ, స్వామి వారికి నవాభిషేకాలు, బలిహరణం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపు, అయ్యప్పస్వామిని పల్లకి సేవా కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయితరాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, ఉపేందర్, బెల్ల వెంకటేశం, నాగభూషణం, చీకటిమల్ల రాములు, దిడ్డి సత్యం, చందా మహేందర్ గుప్తా, నరేష్, శ్రీను, నాగేందర్, పాలకుర్తి వేణుమాధవ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ క్లాం స్వాతి నివాసంలో జరిగిన అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొని మాట్లాడారు. గురుస్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పడి పూజా మహోత్సవంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్లాం కృష్ణ, పాపట్ల నరహరి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, బాబురావు గౌడ్, ర్యాకల రాజుగౌడ్, అనిల్, రాజు, ధార నవీన్, రమేష్, భాస్కర్, శ్రీనాథ్, అఖిల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



ఆత్మకూరు(ఎం) : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి రాజారామ్

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. శుక్రవారం పిలాయిపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును ఎంపీడీఓ భాస్కర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీరెడ్డి సందీప్‌రెడ్డి, భూషణం పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం పలువురు అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో 9వ వార్డు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు పిట్టల బాలయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును శుక్రవారం మండల ప్రత్యేక అధికారి రాజారామ్ పరిశీలించారు. సర్వేలో ఎంపీడీఓ రాములు నాయక్, సూపరిండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



సన్మానం పొందిన పెన్షనర్లు

మోత్కూరు : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మోత్కూరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక భవనంలో శుక్రవారం పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన 14 మంది పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, పెన్షనర్ల ఉద్యోగుల సంఘం యూనిట్ అధ్యక్షులు బి.యాదిరెడ్డి, కార్యదర్శి ఆకవరం వల్లభాయ్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీనియస్ హైస్కూల్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

భువనగిరి : పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏసుక్రీస్తు జీవిత చరిత్రకు సంబంధించిన నాటకాలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన జీసస్, మేరిమాత, శాంతాక్లాజ్ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, ఏఓ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు వేగవంతం చేయాలి

వలిగొండ : వలిగొండ–నాగారం మధ్యగల మూసీ వంతెనపై చేపట్టిన మరమ్మతు పనులు వేగవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో మరమ్మతులకు రూ. 30లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

దుకాణల్లో తనిఖీలు

బీబీనగర్: మండల కేంద్రంలోని కిరాణ దుకాణాలతో పాటు పాన్ షాపుల్లో శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా గుట్కాలు విక్రయించే దుకాణ పాన్ షాపుల నిర్వాహకులను అదుపులోకి తీసుకుని గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు. తనిఖీల్లో సీఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌ఐ రమేష్ పాల్గొన్నారు.

చెన్నకేశవ ఆలయంలో కుంకుమార్చన పూజలు

రామన్నపేట : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో శుక్రవారం కుంకుమార్చన పూజలను నిర్వహించారు. నగర సంకీర్తన చేశారు. అనంతరం అమ్మవారికి మహిళలు వడిబియ్యం సమర్పించారు. వేడుకల్లో పాలకమండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించాలి

అడ్డగూడూరు : బునాది కాల్వ పనులు ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సీపీఎం పోరాట ఫలితంగా ప్రభుత్వం కాల్వ పనులకు నిధులు మంజూరు చేసిందన్నారు.

సభను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



భువనగిరి టౌన్: సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



వలిగొండ : సీఎం, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : బునాదిగాని కాల్వ, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేస్ చిస్తీ , పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, ఎండీ మజార్, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, కైరంకొండ వెంకటేష్, ఎండీ సలావుద్దీన్, ఎండీ లయక్ అహ్మద్, తాడూరి నరసింహ పాల్గొన్నారు.

అనాజీపురం గ్రామంలో..

భువనగిరి : బునాదిగాని , ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వలకు పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మండలంలోని అనాజీపురం గ్రామ చెరువు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, మార్కెట్ కమిటి చైర్మన్ కసుకుంట్ల రేఖబాబురావు,మాజీ ఎంపీపీ నరాల నిర్మల, నాయకులు చుక్క స్వామి, మంగ ప్రవీణ్, అశోక్, మైలారం వెంకటేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పిలాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డిపల్లి కాల్వల పునరుద్ధరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణశాఖ అధ్యక్షులు పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్, జిల్లా నాయకులు సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, క్లాం రాఘవరెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, తోట శ్రీనివాస్, కాసుల అంజయ్య, మక్తాల రమేశ్, శ్రీశైలం, ఈదయ్య, మద్ది అంజిరెడ్డి, పాక జంగయ్య, సందీప్, కుమార్, వెంకటేశ్, జయసూర్య, మెరుగు శశికళ, స్వరూప, చేగూరి ప్రభాకర్, కె. ఎల్లస్వామి, కె.రాజు, జింకల కుమార్, మహేశ్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: సాగునీటి కాల్వల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, బాలకృష్ణగౌడ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వాసుదేవ్‌రెడ్డి, శివకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

వలిగొండ : బునాదిగాని, ధర్మారెడ్డి, పిలాయిపల్లె కాల్వ పునరుద్ధరణ పనుల కోసం నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బామానాయక్, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, గరిసె రవి, నరేందర్ రెడ్డి, బత్తిని సహదేవ, పలుసం సతీష్, బద్దం సంజీవరెడ్డి, పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న, బత్తిని వరుణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలి



భువనగిరిటౌన్ : అంబేద్కర్ చిత్ర పటంతో నిరసన తెలుపుతున్న నాయకులు



రామన్నపేట : వెల్లంకిలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యువకులు

భువనగిరిటౌన్ : పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ దళిత, గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు, బట్టు రామచంద్రయ్య, సురుపంగ శివలింగం, కుతాడి సురేష్, నాగరం శంకర్, బానోతు భాస్కర్ నాయక్, గ్యాస్ చిన్న, అన్నంపట్ల కష్ణ, బాసాని మహేందర్, అత్తహర్, కొడారి వెంకటేష్, గోపి క్రాంతి. తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

రామన్నపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని వెల్లంకి గ్రామంలో పలువురు యువకులు శుక్రవారం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గూని రాజు, నకిరేకంటి గణేష్, నకిరేకంటి రవి, ఉపేందర్, కుర్మ మహేందర్, కాట్రేగు సంజీవ, కాకి కిరణ్, ఉపేంద, ఎస్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమిత్‌షాను అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి



ఆలేరు ఎస్‌ఐకి ఫిర్యాదు అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : భువనగిరి పట్టణ కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలిపిన నిరసన కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చిత్రపటాన్ని కాలితో తన్ని అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, తునికి దశరథ, గంగేష్, బందెల సుభాష్, కామిటికారి కృష్ణ, భోగ శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, కిషన్, వెంకటేష్, రాజు, మరళి, సంపత్ పాల్గొన్నారు.

అమిత్‌షాను అవమానించిన వారిని శిక్షించాలి

రాజాపేట : కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చిత్రపటానికి కాలితో తన్ని అవమానించిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. కేంద్ర హోంమంత్రి ఉన్న ఫోటోను అవమానించి వారిపై కేసులు నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం బీజేవైఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ సేష్టన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కోయ మధు , పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీనివాసా రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ధర్మారపు వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, ప్రవీణ్, రవికుమార్, స్వప్న, అంజయ్య, సుధీర్‌కుమార్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన కరుణ, మంగ ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాల ఆవరణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, రిటైడ్ ఎంఈఓ బల్ల దామోదర్, మాజీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్, రిటైడ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి, రామలింగాచారి పాల్గొన్నారు.

వర్కాల రాముకు..

చౌటుప్పల్ : యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన వర్కాల రాముగౌడ్‌ను శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు దాచేపల్లి ప్రకాష్, మునుకుంట్ల సత్యనారాయణ, బొడిగె బాలకృష్ణ, చెరుకు లింగస్వామి, వీరమళ్ల యాదయ్య, గోపి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

చౌటుప్పల్ : వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని, ప్రయాణ సమయాల్లో సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సీఐ మన్మథకుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పలు కూడళ్లలో శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువ పత్రాలు లేకుండా పట్టుబడిన 39 వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. ఆయన వెంట ఎస్‌ఐలు యాదగిరి, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

మోత్కూరు : మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సాంస్కృతిక సారథి కళాకారులు ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఈ ఈ కార్యక్రమంలో మోత్కూరు ఏఎస్ఐ వెంకన్న, కళాకారులు బోనాల నరేందర్, మందుల కృష్ణ, రాచకొండ రంగన్న, మైసోళ్ల సురేష్, ఎండీ.జహంగీర్, తాటిపాముల శంకర్, తేజ, కిట్టు, లావణ్య, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



రామన్నపేట : ఆర్థికసాయం అందజేస్తున్న లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు దండిగ నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. లారీ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.74,500ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆగు ఆనంద్ యాదవ్, కార్యదర్శి పబ్బు కాటమయ్య సభ్యులు తీర్పాల ఐలయ్య, భిక్షపతి, ఆకిటి శ్రీనివాస్, బెల్లి అంజయ్య, రేపాక రమేష్, రెముడాల భాస్కర్, పల్లపు నర్సింహ, పోశబోయిన లింగస్వామి, శ్రీశైలం, బుర్ర శ్రీశైలం, రెముడాల సతీష్ పలువురు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన బీర్రు లలిత ఇటీవల మృతి చెందింది. శుక్రవారం జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు అశోక్ గౌడ్, దాచపల్లి శ్రీనివాస్, రాజు, చెల్మలపల్లి లక్ష్మణ్, చిగుళ్ల బీరయ్య, జెన్న సిద్దులు, ఎక్కలదేవి శ్రీహరి, సాధనబోయిన శంకర్, చింతల కృష్ణ, కోయ మధు, మార్క శివ పలువురు ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.